# మహిళలు అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, చిత్రంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో 14 సంవత్సరాలు పైబడిన ఏ మహిళ రక్తహీనతతో ఇబ్బందులు ఎదుర్కోకూడదని, కరీంనగర్ ను అనిమియా ముక్త్ కరీంనగర్ గా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్టమొదటి సారిగా కరీంనగర్ జిల్లాలో ఏ షీల్డ్ మొబైల్ యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్ ద్వారా రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వీడియో రూపంలో అందించడంతో పాటు, డాక్టర్ల సలహాలను కుడా పొందేలా యాప్ ను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. అదే విధంగా హెల్త్ డైరి యాప్ ను కుడా రూపోందించడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆశాలతో పాటు అంగన్ వాడిలు కూడా పనిచేయాలని, మహిళల కోసం రూపొందించిన మొబైల్ యాప్ లను మొదట మీరు డౌన్ లోడ్ చేసుకొని, దాని గురించి ఇతర మహిళకు తెలియజేయడంతో పాటు, ప్రతి మహిళకు ఈ యాప్ చేరేలా కృషిచేయాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లకు వెంటనే తల్లి పాలను అందించేలా చూడాలని, తద్వారా పిల్లలకు కలిగే లాభాలను గురించి అవాగాహన కల్పించాలని తెలిపారు. ఒక్కప్పుడు తృణదాన్యాల ఆహారాన్ని చిన్నచూపూగ చూసేవారని, మారుతున్న పరిస్థితుల దృష్యా రోజులో ఒకపూట తృణదాన్యాలతో ఆహారం తీసుకునే రోజులు వచ్చాయాని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జెడ్పి సిఈఓ ప్రియాంక, జిల్లా సంక్షేమ అధికారి సబితా కుమారి, ఆర్డివో హరిసింగ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

# ఉగాది లోగా సఖి కేంద్ర భవనం పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కేంద్రంలోని సఖీ వన్ స్టాప్ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ఉగాది నాడు ప్రారంభానికి సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సఖీ వన్ స్టాప్ 8వ మ్యానేజ్మెంట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గోన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో సఖీ భవన నిర్మాణ పనులను పూర్తిచేసి వచ్చే ఉగాదికి ప్రారంభించేలా సిద్దం చేయాలన్నారు. భవన నిర్మాణంలో అవసరమయ్యే అదనపు నిధుల కొరకు ప్రతిపాదనలు పంపినట్లయితే జిల్లా కలెక్టర్ ఫండ్ నుండి ఇస్తానని తెలిపారు. జిల్లాలో పొలీసుల అద్వర్యంలో నిర్వహించే భరోసా కేంద్రానికి పూర్తిస్థాయి భవనం లేనందున సఖీ కేంద్రంలోనే భరోసా కేంద్రాన్ని నిర్వహించాలని పేర్కోన్నారు. కేసులపై విచారణ జరపడంలో న్యాయ సహాయానికి కావాల్సిన లాయర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని పేర్కోన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల వద్ద విద్యార్థినులు హింసకు గురైనట్లయితే ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేసేలా, ఇతర సమస్యల పై స్పందించేలా జిల్లా, మండల సమాఖ్యల సమావేశాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. సఖీ కేంద్రాలకు వచ్చే కక్షిదారుల పట్ల సున్నితంగా, జాగ్రత్తగా వ్యవహరించాలని, చిన్నపిల్లల వ్యవహరాలలో తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. అవసరమైన వారికి మానసిక వైద్యులచే కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకుంటానని పేర్కోన్నారు. జిల్లాలో ఎక్కడైన బాల్యవివాహాలు జరినట్లయితే దానికి పూర్తి బాద్యులు సంబంధిత అంగన్ వాడి టీచర్లే అవుతారని తెలిపారు. బాల్యవివాహల నిరోదం కొరకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, తహసీల్దార్, పొలీస్ సంబంధిత ఇతర అధికారుల కన్న ఎక్కువ బాధ్యత అంగన్ వాడి టీచర్ కు ఉంటుందని పేర్కోన్నారు. బాల్యవివాహాలు జరగకుండా ఆపడం మాత్రమే కాకుండా వారి కుటుంబంలో మరోసారి బాల్యవివాహాలు జరుగకుండా అవగాహన కల్పించడంతో పాటు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలోని ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, చైల్డ్ ప్రొటెక్షన్ కమీషన్ సభ్యురాలు శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, హుజరాబాద్ ఆర్డివో హరి సింగ్,జిల్లా సంక్షేమ అధికారి సబిత కుమారి, సీడీపీవోలు,కో ఆర్డినేటర్లు, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూం పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, వివిధ పార్టీల ప్రతినిధులు

**ఈవీఎం గోడౌన్ పరిశీలన**

కలెక్టరేట్ వద్ద నున్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ భధ్రపరచు గోడౌన్ ను రెవిన్యూ ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిఎం గోడౌన్ వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# గుండారంలో గడపగడపకు కాంగ్రెస్



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ

మొదటి పేజీ తరువాయి..

గ్రామంలో తిరిగి ప్రతి గడపకు వెళ్ళి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి, అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను నెరవేర్చకపోవడాన్ని ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

గన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లి గ్రామానికి చెందిన బామాండ్ల మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం,మండల ప్రధాన కార్యదర్శి చాడ సతీష్ రెడ్డి, నాయకులు బొల్లి శంకరయ్య,బామాండ్ల ఆంజనేయులు, తుమ్మ చందు,బామాండ్ల అంజేందర్, తిరుపతి, వీరేశం కనకయ్య తదితరులు పాల్గోన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్‌లో అద్దె వాహనాల దందా

మొదటి పేజీ తరువాయి..

అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థలో కారణం చెల్లింపులో అక్రమాలు వెలుగు చూశాయన్నారు.అధికారికి అలాట్ అయిన నంబర్ గా చూపి బిల్లులు డ్రా చేయగా,రూల్స్ కు విరుద్ధంగా ఎల్లో స్టేట్ వెహికల్స్ కు బదులు వైట్ స్టేట్ ఉన్న వాహనాలను కార్పొరేషన్ అధికారులు తీసుకోవడం వివాదాస్పదంగా మారింది.కొందరు అధికారులకు అలాట్ చేసిన స్టార్ వెహికల్ ఒకటైతే వేరొకటి వాడుతున్నారు.కార్పొరేషన్ లో మొత్తం 21 కార్లను అద్దెకు తీసుకున్నట్లు వెల్లడిస్తుండగా ఇందులో మెర్జి వెహికల్స్ ను ఆఫీసర్లు వారడంలేదు.దీంతో ఈ వాహదారి పేరిట డ్రా చేస్తున్న బిల్లులు ఎవరి అకౌంట్లకు వెళ్తున్నాయో తెలియడం లేదు. ఇటీవల కరీంనగర్ పట్టణానికి చెందిన బండి శ్రీనివాస్ అనే అర్జీల యాక్టివిస్టు ఆర్టీఐ కింద సమాచారం తీసుకోగా రికార్డుల్లో మరొకటి ఈ వెలుగు చూసింది. రిజిస్టర్ లో ఒకటి.. వాడేది ఇంకోటిగా తేలింది.కార్పొరేషన్ అధికారులు ఒక్కో అద్దె వాహనానికి నెలకు రూ.33 వేలు అద్దె చెల్లిస్తున్నారు.ఇలా 21 వాహనాలకు నెలకు రూ. 6.93 లక్షలు దాదికి 83 లక్షలు చెల్లిస్తున్నారు. వీటిలో ఆఫీసర్లు వాడేది ఒక వెహికల్. సాయి తిరుమల టూర్స్ అండ్ ట్రావెల్స్ నుంచి 10 వాహోనాలు ఉన్నాయి. టిఎస్11 యూసి 08809 నంబర్ గల ఆటో ఇదే ట్రావెల్ నుండి అద్దెకు ఉంది. శ్రీవిఘ్నేశ్వర ట్రావెల్స్, నర్సింహా కృష్ణ ట్రావెల్స్ స్నేహ ట్రావెల్స్ నుంచి వెహికల్స్ నుండి రెండు అద్దె వాహనాల చొప్పున, రేణుక ట్రావెల్స్ , పాయి శ్వర ట్రావెల్స్ గంగా ట్రాక్టర్స్,వాటర్ ట్యాంక్ నురి ఒక్కో వాహనం చొప్పున ఉన్నట్లు పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ ఇన్నోవా కారు అద్దెకు తీసుకున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. వాస్తవానికి కమిషనర్ కు అలాట్ అయిన ఈ వెహికల్ కాకుండా మరో నంబర్ ప్లేట్ లేని వాహనానిన వినియోగిస్తున్నట్లు జోజిరెడ్డి ఆరోపించారు. డిప్యూటీ కమిషనర్, మేయర్ తమకు అలాట్ అయిన వాహోనాలను కాదని మరో రెండు వాహోనాలకు వినియోగిస్తున్నట్లు జోజిరెడ్డి ఆరోపించారు.

# ఆత్మహత్య కు యత్నించిన వ్యక్తిని రక్షించిన పోలీసులు

కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

కరీంనగర్ లోని లోయర్ మానేరుడ్యాం (ఎల్ యం డి) లో మంగళవారం నాడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని లేక్ అవుట్ పోస్ట్ పోలీసులు రక్షించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ లోని హుస్సేనీపురా ప్రాంతానికి చెందిన సయ్యద్ సాజిద్ (36) డ్యాంలో దూకి ఆత్మహత్యాయత్నం చేస్తున్న విషయాన్ని గుర్తించిన గస్తీ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ ఏ సురేష్ వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని నిలువరించారు. అనంతరం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులతో తాను ఆత్మహత్యకు చేసుకునేందుకు వచ్చినట్లు ఆ వ్యక్తి విచారణలో చెప్పాడని ఆర్ఎస్ఐ సురేష్ తెలిపారు. కుటుంబసభ్యులకు సమాచారం అందించి అప్పగించినట్లు చెప్పారు. ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని రక్షించిన లేక్ అవుట్ పోస్ట్ ఆర్ఎస్ఐ సురేష్ తోపాటు విధినిర్వహణలో ఉన్న పోలీసులను సీసీ ఎల్ సుబ్బరాయుడు అభినందించారు.



కాపాడిన వ్యక్తితో లేక్ పోలీసులు